# ఆత్మగౌరవానికి ప్రతీక ‘బతుకమ్మ’

## రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 4: తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ అని, ఈ పండుగకు ప్రభుత్వం నుంచి కానుక ఇవ్వాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల, చర్చ్ కాంపౌండ్ కమ్యూనిటీ హాల్, ఎన్నెస్పీ క్యాంప్ డీపీఆర్సీ సమావేశ మందిరంలో మహిళలకు చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన నుంచి అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రభుత్వం 250 డిజైన్లతో చీరెలు సిద్ధం చేయించిదన్నారు. చేనేతకారులకు రూ.354 కోట్ల మేర ఉపాధి కల్పించిందన్నారు. 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిందన్నారు. ఖమ్మం నగరాన్ని అన్నిరంగాల్లో ముందంజలో నిలిపానన్నారు. ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన నాటి నుంచి పక్కా ప్రణాళిక ప్రకారం ఒక్కో అభివృద్ధి పనిని పూర్తి చేస్తున్నట్లు ప్రకటించారు. అభివృద్ధి విషయంలో ఖమ్మం నియోజకవర్గం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలతో పోటీ పడుతున్నదన్నారు. నాడు ఖమ్మం మున్సిపాలిటీగా ఉన్నప్పుడు అభివృద్ధిలో వెనుకబడి ఉండేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలోనే నగరం అభివృద్ధి బాట పట్టిందన్నారు. ఖమ్మాన్ని ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని నగరపాలకసంస్థలు, మున్సిపాలిటీ పాలకవర్గాలు రోల్‌మాడల్‌గా చూస్తున్నాయన్నారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన పాలకులూ ఖమ్మం నగరాభివృద్ధిపై చర్చిస్తున్నారన్నారు. ఖమ్మం వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురం హవేలీ ప్రాంతాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అంతర్గత సీసీ డ్రెయిన్లు నిర్మించామన్నారు. ప్రధాన రోడ్లను విస్తరించామన్నారు. సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేశామన్నారు. వీలైన ప్రతిచోట పార్కులు, ఓపెన్‌జిమ్‌లు నిర్మించి నగరాన్ని సుందరీకరించామన్నారు. ఖమ్మం నగరం హైదరాబాద్ తర్వాత వరంగల్, కరీంనగర్ నగరపాలక సంస్థలను పక్కనపెట్టి రెండోస్థానంలోకి వచ్చిందన్నారు. నగరాభివృద్ధిలో భాగంగా పార్కుల ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిని ‘మ్యాన్ ఆఫ్ ది పార్క్స్’గా అభివర్ణించారు. అనంతరం 25వ డివిజన్ రిక్కాబజార్, గాంధీపార్క్ వద్ద రూ.18 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, 22వ డివిజన్ పాకబండ బజార్, గణేష్ గుడి వద్ద రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, 23వ డివిజన్‌లో రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద రూ.70 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. 23వ డివిజన్ ఎస్పీ ఆఫీస్ రోడ్‌లో రూ.37 లక్షల 15వ ఆర్థిక ప్రణాళిక నిధులతో నిర్మించిన పాకబండ పార్క్‌తోపాటు పలుచోట్ల నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, గోళ్ల చంద్రకళ వెంకట్, మక్బూల్, పల్లా రోజ్‌లీనా, రుద్రగాని శ్రీదేవి, తోట ఉమ, కమర్తపు మురళి, గజ్జెల లక్ష్మి, సరస్వతి, పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి రమ, గోళ్ల చంద్రకళ, దొడ్డా నగేశ్, డీఆర్డీవో విద్యాచందన, ఖమ్మం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చాకే బతుకమ్మకు ఆదరణ : ఎమ్మెల్సీ మధు



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

భద్రాచలం, అక్టోబర్ 4 : తెలంగాణ రాష్ట్రం సిద్ధించాకనే బతుకమ్మ పండుగకు ఆదరణ లభించిందని, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలిచిందని, నేడు అనేక దేశాల వారు బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారని ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్ అన్నారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అమెరికా వైట్‌హౌస్‌లో కూడా బతుకమ్మ ఆడుతున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పుట్టింటి వారు ఇచ్చే చీరె, సారె అంటే ఎంతో ఇష్టమని, సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని 18ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మ చీరెను అందజేస్తున్నారని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగకు అందరూ కొత్త చీరె ధరించి, ఆనందంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో 2017లో బతుకమ్మ చీరెల పంపిణీని ప్రారంభించారన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రతి ఇంటికి పెద్దన్నగా మారారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఏదో ఒక పథకం ప్రతి ఇంటికి అందుతున్నదని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. 56 కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే వీరయ్యతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ నరసింహారావు, భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, నాయకులు తిప్పన సిద్ధులు, నవాబ్, బొలిశెట్టి రంగారావు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

## మత సామరస్యానికి తెలంగాణ ప్రతీక
## ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



క్రీడా సామాగ్రిని అందజేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగకు కానుకగా చీరెలను అందజేస్తున్నదని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు, గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదని, స్వరాష్ట్రంలో బతుకమ్మ పండుగను గుర్తించి వేడుకలను వైభవంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణలో క్రీడలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. యువతను ప్రోత్సహించడం కోసం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందస్తున్నారని, క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకొని రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు, జడ్పీటీసీ భారత లాలమ్మ, వైస్ ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, సీతామహాలక్ష్మి, సర్పంచులు పద్మ, చిరంజీవి, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో అన్నపూర్ణ, నాయకులు కొత్తూరి వెంకటేశ్వరరావు, భూపతి నరసింహారావు, మామిళ్లపల్లి లక్ష్మణ్‌రావు, గాలం వలరాజు, నర్సారెడ్డి, జంగాల శ్రీనివాసరావు, ఉమ, వీరబోయిన వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, నేరళ్ల లాలయ్య, రామకృష్ణ, మాందాస్ యల్లయ్య, చల్లా రాంబాబు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే ‘బతుకమ్మ’కు పూర్వవైభవం

## ఎమ్మెల్యే హరిప్రియానాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 4: తెలంగాణలో బతుకమ్మ పండుగకు పూర్వవైభవం సీఎం కేసీఆర్ పాలనలో సాధ్యమైందని, నేడు దేశ, విదేశాల్లో సైతం వేడుకలు జరుపుకోవడం గొప్ప విషయమని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. మండలంలో 20,948, పట్టణంలో 11,746 బతుకమ్మ చీరెలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డలందరూ బతుకమ్మ చీరెలను ధరించి పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో పుట్టి సీఎం కేసీఆర్ పరిపాలనలో భాగస్వామ్యం అయినందుకు ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కోట రవికుమార్, ఆర్‌ఐ పద్మ, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, జడ్పీటీసీ ఉమాదేవి, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో చిరంజీవి, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, కోఆప్షన్ సభ్యుడు ఘాజీ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలందరికీ ‘బతుకమ్మ’ కానుక

## జడ్పీ చైర్మన్ కమల్‌రాజు



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

బోనకల్లు, అక్టోబర్ 4: రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డలందరికీ సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలను కానుకగా ఇస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. బుధవారం బోనకల్లు రైతువేదికలో ఎంపీడీవో బయ్యావరపు అశోక్, తహసీల్దార్ పున్నంచందర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలను అందించారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. కుల మతాలకు అతీతంగా మహిళలకు బతుకమ్మ చీరెలను అందిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగను ప్రతి మహిళ సంతోషంగా జరుపుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి గ్రామానికి ప్రభుత్వమే క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు వారికి కావాల్సిన క్రీడా పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరెలు, సర్పంచులు, కార్యదర్శులకు క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఎంపీపీ కంకనాల సౌభాగ్యం, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, సర్పంచులు కొమ్మినేని ఉపేందర్, జెర్రిపోతుల రవీందర్, మర్రి తిరుపతిరావు, ఎంపీటీసీలు గుగులోతు రమేశ్, జొన్నలగడ్డ సునీత, కోటపర్తి హైమావతి, ముక్కపాటి అప్పారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మోర్ల నరసింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన పథకాలు ఏ రాష్ట్రంలోనూ లేవు

## ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్
## క్రీడాప్రాంగణాలకు ఆట వస్తువుల పంపిణీ



బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్

జూలూరుపాడు, అక్టోబర్ 4: దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగకు చీరెలను కానుకగా ఇవ్వడం గొప్ప విషయమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మహిళలకు బతుకమ్మ చీరెలు, 18 మంది సర్పంచులకు ఆట వస్తువులు, సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ప్రతిపక్షాలు సైతం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కీర్తించేలా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. అంతకుముందు కాకర్ల, మాచినేనిపేటతండాలో పూర్తయిన సిమెంటు రహదారులను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శారద, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ తిరుపతిరావు, ఎంపీపీ లావుడ్యా సోని, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, జడ్పీటీసీ భూక్యా కళావతి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, వేల్పుల నర్సింహారావు, పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీశ్‌కుమార్, నాయకులు నున్నా రంగారావు, మోదుగు రామకృష్ణ, యదళ్లపల్లి వీరభద్రం, నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు లావుడ్యా కిషన్‌లాల్, రాజశేఖర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.